### అనుమానాస్పదస్థితిలో
# ఆశాకార్యకర్త ఆత్మహత్య

పుదిపట్ల(చౌడేపల్లి), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



అనుమానాస్పద స్థితిలో వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మృతురాలు సోదరి జ్యోతి కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లకు చెందిన సరోజమ్మ అనే హేమ అదే గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేసుకొంటోంది. భర్త లక్ష్మీపతి ఆటోడ్రైవర్‌గా జీవిస్తున్నాడు. ఈక్రమంలో గురువారం ఉదయాన్నే సరోజమ్మ గ్రామంలోనే వున్న చింతచెట్టుకు ఉరేసుకొని కనిపించింది. గుర్తించిన కుటుంబ సభ్యులు పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తన సోదరి సరోజమ్మ మృతిపై అనుమానముందనీ, విచారణ జరిపి న్యాయంచేయాలని జ్యోతి పుంగనూరు రూరల్ సిఐ రామ్‌భూపాల్‌కు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పుంగనూరు ప్రభుత్వాసుపత్రిలోనే శవపరీక్ష నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## డిఎంహెచ్‌ఓకు సమ్మె నోటీసు అందించిన వైద్యులు

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు గురువారం డిఎంహెచ్ఒ డా॥ ప్రభావతిని కలసి కుప్పంలో సమ్మె నోటీసు అందజేశారు. వారు మాట్లాడుతూ జిఓనెం 85తో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యుల సర్వీసు కోటాలో భారీగా నష్టం కలుగుతుందన్నారు. ప్రభుత్వ వెంటనే పునరాలోచించి జిఓ నెం 85ను రద్దు చేయాలన్నారు. ఎపి పిహెచ్‌సి వైద్యుల అసోసియేషన్ పిలుపు మేరకు ఆదివారం విజయవాడలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి జిల్లా నుంచి ప్రతి ఒక్క మెడికల్ ఆఫీసరు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, సుభాష్ రాజా, హరినాథరెడ్డి, జశ్వంత్, కిషోర్, దీప్‌కుమార్, యశ్వంత్, పూజిత, ఉషారాణి పాల్గొన్నారు.

# అదుపు తప్పి కారుపై ఒరిగిన కంటైనర్

**ముగ్గురు మృతి - ఒకరి పరిస్థితి విషమం - ట్రాఫిక్‌తో స్థంభించిన భాకరాపేట ఘాట్**





చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

టమోట లోడ్‌తో వస్తున్న కంటైనర్ లారీ భాకరాపేట ఘాట్ రోడ్‌లో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కారుపై ఒరిగిపోవడంతో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు రుయాలో వైద్య చికిత్సలు పొందుతున్నాడు. ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు వివరాల మేరకు.. కలకడ నుండి చెన్నైకి టమోట లోడ్‌తో వస్తున్న కంటైనర్, తిరుపతి నుండి చిక్‌బళ్ళాపూర్ వెళుతున్న కారు భాకరాపేట ఘాట్ రోడ్‌లో ఎదురెదురుగా వస్తుండగా కంటైనర్ అదుపుతప్పి కారుపై పడింది. దీంతో రెండు క్రేన్‌ల సహాయంతో కంటైనర్‌ను తప్పించి, కారులో తీవ్రగాయాలతో విలవిలలాడుతున్న తేజేష్‌కుమార్‌ను వెలికితీసి తిరుపతి రుయాకు తరలించారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. క్షతగాత్రుడి ఆరోగ్య స్థితిని ఎస్పీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. కంటైనర్ డ్రైవర్ గాయాలపాలై చికిత్స పొందుతున్నాడు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### వృషభవాహనంపై
# ఊరేగిన ఏకదంతుడు

కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి సిద్ధిబుద్ధి సమేతుడైన గణనాధుడు వృషభవాహనంపై కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అలరించారు. బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ఉదయం చిలుకవాహనసేవ, రాత్రి వృషభవాహనసేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. రాత్రి జరిగిన కార్యక్రమానికి కాణిపాకం, సంతపల్లె, మారేడుపల్లె, ముదిగోళం, చిత్తూరు శాలివాహన వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి ఉత్సవమూర్తులకు ఆలయ అలంకార మండపంలో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి దేధీప్యమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే రాత్రి అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేకపూజలు అందుకున్న అనంతరం రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధరకాల పుష్పాలతో సుందరంగా అలంకరించిన వృషభవాహనంపై వుంచి మంగళవాయిద్యాలు, కోలాటాలు, వంటి సాంస్కృతిక ప్రదర్శనల నడుమ గ్రామపురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులకు నారికేళ కర్పూరహారతులతో భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరణి అదే ధోరణి!

**-వైసిపి యువనేతకు కీలక పదవి**
**-రుయా అభివృద్ధికమిటీలో బండ్ల లక్ష్మీపతిరాయల్ బాధ్యతలు**

తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్త:



తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన పాత పార్టీని నెత్తినపెట్టుకున్నారనేందుకు తాజా నిదర్శనంగా వైసిపి యువనేత బండ్ల లక్ష్మీపతి రాయల్‌ను తిరుపతి రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్/సభ్యుడుగా నియమించడం వివాదాన్ని రేపుతోంది. తిరుపతి ఎమ్మెల్యే సిఫార్సుతో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలతో రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు నియమించడంతో అటు జనసేన పార్టీ నేతల్లో ఇటు కూటమిలోని టిడిపి నేతల్లో అసహనం, ఆగ్రహం వ్యక్తమవుతోంది. గత ఐదేళ్ళు వైసిపి నాయకులతో తిరుగుతూ ,ఓ నాయకుడికి అనుచరుడుగా చలామణి అయిన లక్ష్మీపతికి రుయాలో నామినేటెడ్ పదవి కట్టబెట్టడం పెద్ద దుమారాన్నే రేపుతోంది. రానున్న సోమవారం కలెక్టర్ అధ్యక్షతన రుయాలో కమిటీ సమావేశం కానుంది. ఇటీవల ఎన్నికల ముందు జనసేనలో చేరిన యువనేతకు కీలక పదవిని ఎలా కట్టబెడతారనేది టిడిపిలో కూడా కస్సుమంటున్నారు. ఆరణి శ్రీనివాసులు తిరుపతి అభ్యర్థిగా రావడం నుండి ఎమ్మెల్యేగా గెలిచినా ఇప్పటికీ వైసిపి పై మమకారం చూపుతున్నారనేది కూటమిపార్టీలో కొందరు ఆగ్రహంతో ఉన్నారు. స్థానిక జనసేన నేతలు ఈ విషయంపై ఇప్పటికే పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. పార్టీలో కష్టపడి పనిచేసినవారిని కాదని వైసిపి నుండి దిగుమతి చేసుకుని పదవులు అప్పగిస్తుండటం ఎంతవరకు మంచిదని విమర్శలు గుప్పిస్తున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా గత వైసిపి నేతలతో అనుబంధంగా వ్యవహరించిన కొన్ని పదవుల్లో వారినే ఎమ్మెల్యే ఆరణి కొనసాగిస్తున్నారని, వారిని బయటకు పంపాల్సిందిపోయి వైసిపికి కోవర్టులుగా ఉన్నవారిని పెత్తనం చేయించేలా చూస్తుండటం కూటమినేతల్లో అసహనంతో రగిలిపోతున్నారు. ఇప్పటికే జనసేనలో ఎమ్మెల్యే వ్యతిరేకులు ఆయన ఇంటివద్ద నిరసనగళం వినిపించడం కొసమెరుపు. మరీ రానున్న రోజుల్లో ఆరణి ధోరణిపై కూటమి నేతలు ఎలా స్పందిస్తారనేది చూడాల్సిందే.

### ఎమ్మెల్యే ఆదిమూలం కేసులో
# కీలక పరిణామం

**-బాధితురాలికి ప్రసూతి ఆస్పత్రిలో వైద్యపరీక్షలు పూర్తి**
**-డిశ్చార్జిచేసిన వైద్యులు**

తిరుపతిహెల్త్ , సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధిరెడ్డి

లైంగిక వేధింపులు, అత్యాచారం కేసులో ఇప్పటికే ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తిరుపతి ఈస్టు పోలీసుల ఒత్తిడితో ఐదురోజుల తరువాత ఆలస్యంగా ఆమెను తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో చేర్చారు.ఆమెను ఆస్పత్రి వైద్యులు ఆరుమంది వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. లైంగిక ఆరోపణల నేపథ్యంలో రక్తపరీక్షలతో బాటు స్కానింగ్, వివిధ పరీక్షలు గురు వారం మధ్యాహ్నాం పూర్తిచేశారు. కొన్ని నమూనాలను రీజనల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథిరెడ్డి మీడియాకు తెలిపారు. వైద్యపరీక్షలు పూర్తయిన తరువాత సాయంత్రం ఆమెను డిశ్చార్జి చేయడంతో బయటకు వచ్చేశారు. అక్కడే ఉన్న మీడియాతో మాట్లాడేందుకు ఆమె నిరాకరించారు. ఇదిలా ఉండగా బాధ్యత గల ఎమ్మెల్యేపై టిడిపి మహిళ కీలక ఆరోపణలు చేయడంతో సంచలనంగా మారింది. ఈ కేసులో బాధితురాలు తొలుత వైద్యపరీక్షలకు అంగీకరించలేదు. కేసు దర్యాప్తులో భాగంగా పరీక్షలు చేయించుకోవాలని పోలీసులు సూచించినా ఆమె నిరాకరించడం తెలిసిందే. గురువారం ఆమె ప్రసూతి ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే ఈ ఆరోపణల కేసులో మరోవైపు గుండె పోటుకు గురై చెన్నై ఆపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం కూడా గురువారం డిశ్చార్జ్ అయ్యారు. చెన్నై నుండి పుత్తూరులోని నివాసానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేసి, ఆయనను కలిసేందుకు ఎవరినీ అనుమతించలేదు.

ఇప్పటికే తిరుపతిలోని హోటల్ నుండి పోలీసులు సిసిటివి ఫుటేజ్‌లను కూడా సీజ్ చేశారు. ఎమ్మెల్యేపై ఆమె చేసిన ఆరోపణలు నిజమో కాదో తేలాలంటే ఈ వైద్యపరీక్షల ఫలితాలు ఇప్పుడు కీలకంగా మారాయి.

## పోలీసు కస్టడీకి మాజీ రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కుప్పం మాజీ రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను విచారణ నిమిత్తం కుప్పం పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కుప్పం రెస్కోకుసంబంధించి గతంలో మేనేజింగ్ డైరెక్టర్ వాహనం దుర్వినియోగంతో పాటు డీజిల్ బిల్లుల పేరిట 23.85లక్షల నిధులు దుర్వినియోగం చేశారనే కేసులో మాజీ రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్‌ను ఈనెల 2వతేది కుప్పం అర్బన్ సిఐ జిటి నాయుడు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి పన్నెండు రోజుల రిమాండ్‌కు ఆదేశించారు. అయితే కేసుకు సంబంధించి పలు అంశాలు విచారించాల్సి ఉందని పోలీసులు రెండు రోజుల పాటు కస్టడీ కోరగా న్యాయమూర్తి మాజీ రెస్కోఛైర్మన్‌ను కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

### జాతరలో సామాన్య భక్తులకు
# ప్రత్యేక ప్రాధాన్యత

**ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**

వెంకటగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ఈ నెల 25, 26వ తేదీల్లో జరగబోవు వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరలో దర్శనానికి సామాన్య భక్తులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే అధ్యక్షతన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఎస్‌పి రమణ కుమారులు అధికారులతో సమావేశం నిర్వహించారు. వెంకటగిరి 200, 100 టికెట్లు దర్శనానికి ఉంటాయని తెలిపారు. జాతరలో తాగునీరు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. అన్ని శాఖల అధికారులు జాతరలో క్రమశిక్షణ పనిచేయాలని తెలిపారు. జాతరకు 1200 మందిని బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డిఎస్పి రమణ కుమార్ తెలిపారు. ఆలయం ఈవో శ్రీనివాసరెడ్డి, సిఐ ఏవి రణ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలపై
# ప్రజలకు మరింత అవగాహన కల్పించాలి

**14వ తేది నుంచి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం**
**ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ , కలెక్టర్ వెంకటేశ్వర్లు**

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సంబంధిత అధికారులతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 14వ తేది నుండి అక్టోబర్ 1వ తేది వరకు గ్రామాల్లో, పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. త్రాగునీటి చెరువులను, త్రాగునీటి పథకాలను శుభ్రపరిచే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన చెప్పారు. అలాగే స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా బహిరంగ ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో, జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్, బస్టాండ్‌ల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం, శ్రమదానం ద్వారా చెరువుల కుంటల వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవో సుశీల దేవి, డిప్యూటీ సిఈవో ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కుప్పంలో ప్రజల ఆరోగ్యంపై
# ప్రత్యేక సర్వే చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కుప్పం నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక సర్వే నిర్వహించి వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. గురు వారం స్థానిక మండల కార్యాలయంలో కుప్పం డివిజన్ స్థాయిలో వైద్య ఆరోగ్యం, కుటుంబస oక్షేమ శాఖ అధికారులు, వైద్యులతో నిర్వహించిన సమీక్షాసమావేశంలో కలెక్టర్ ప్రసంగించారు. ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలు కలిసి నియోజకవర్గంలో ఇంటింటా తిరిగి రక్తపోటు, మధుమేహం, లివర్, కిడ్నీ, అ oగవైకల్యం కలిగిన వ్యక్తుల వివరాలను 45 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసర్వే ద్వారా వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించిన అనంతరం వారికి పూర్తి చికిత్స, లివర్, కిడ్నీ, అంగవైకల్యంకు సంబంధించి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి తగు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. సర్వేకు సంబంధించిన వివరాలు అందించాలని డిఎంహెచ్ఒ డా॥ ప్రభావతిని ఆదేశించారు. సమావేశంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, డిఐఒ డా॥ హనుమంతరావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ శ్రీనివాస్, డిపిఎంఒ డా॥ హర్షవర్ధన్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కుప్పం ఏరియా ఆస్పత్రిలో తనిఖీలు :** కుప్పం ఏరియా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఆపరేషన్ థియేటర్, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. రోజువారి ఓపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆస్పత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆర్ఎంఒ డా॥ ప్రవీణ్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, సూపరింటిండెంట్, వైద్యులు పాల్గొన్నారు.

# యాదమరి 'దేశం'లో ఆధిపత్యపోరు

**యాదమరి 'దేశం'లో ఆధిపత్యపోరు**
**పార్టీ శ్రేణులపై పట్టు సాధిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్**

యాదమరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

ఎన్నికల ముందు వరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పవర్‌లెస్‌గా వుండటంతో మండలంలో కొంత మంది పార్టీ సీనియర్ నాయకులు చక్రం తిప్పారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం పూతలపట్టు నుండి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో అప్పటి వరకు నామమాత్రంగా వున్న మండల పార్టీ అధ్యక్షుడు ఒక్కసారిగా పవర్‌ఫుల్ అయ్యారు. మండలంలో పార్టీ పెద్దలుగా చెప్పుకుని అప్పటి వరకు కొనసాగిన కొంతమంది సీనియర్లను దూరం పెట్టి పార్టీలోకి కొత్త రక్తం తీసుకురావడానికి ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. దీనికి ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సైతం సై అనడంతో మండలంలో అప్పటి వరకు సీనియర్లుగా చెప్పుకుని తిరిగిన కొంతమంది నాయకులకు పచ్చివెలక్కాయ పడినట్లు అయ్యింది. అధికారం మారడంలో అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకోవాలని భావించిన మండల పార్టీలోని కీలక నాయకులు తమకు అనుకూలమైన వారికి మండలంలో పోస్టింగ్స్ ఇప్పించుకోవడం కోసం ముమ్మరంగా ప్రయత్నించారు. మండలంలో తహసిల్దారు, ఎంపిడిఓ, ఎస్ఐలుగా తమకు అనుకూలంగా వున్న వారిని నియమించుకోవాలని పార్టీలోని కీలక నాయకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన తహసిల్దార్ల బదిలీల్లో యాదమరి తహసిల్దారుగా నియమితులైనప్పటికీ విధుల్లో చేరకముందే ఆయన ఇతర జిల్లాకు బదిలీపై వెళ్ళిపోవడంతో కలెక్టరేట్‌లో సూపరిటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పార్థసారధి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఇక ఎస్ఐ నియామకంలో పార్టీలోని ఇద్దరు నేతలు పోటీ పడ్డారు. ఇద్దరు నేతలు సైతం తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎస్ఐగా నియమించుకోవాలని ముమ్మరంగా ప్రయత్నించారు. అయితే ఎస్ఐ నియామకంలో మండల పార్టీ అధ్యక్షుడి మాట చెల్లుబాటు అయ్యింది. మండలానికి చెందిన జిల్లా పార్టీ నాయకుడు తహసిల్దారు కార్యాలయంలో ఇద్దరి నియామకం కోసం ఎమ్మెల్యే వద్ద పట్టుబట్టినట్లు తెలిసింది. ఇందులో ఒకరిని నియమించడానికి ఎమ్మెల్యే అంగీకరించగా, అదే పోస్టు కోసం మండలానికి చెందిన మరో రాష్ట్ర పార్టీ నేత ఒకరు ఇతరులకు సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో ప్రస్తుతం జరుగనున్న విఆర్ఓల బదిలీల్లో ఎవరి మాట చెల్లుబాటు అవుతుందనే విషయం తేలనుంది. ఇదిలా వుండగా మండలంలో పార్టీని పూర్తి స్థాయిలలో పటిష్టం చేయడానికి ప్రస్తుత కార్యవర్గం కీలకపాత్ర పోషించాలని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. మండల పరిధిలోని పంచాయతీలు, గ్రామాల్లో కీలకంగా వున్న వారిని గుర్తించి వారితో పార్టీ సేవ చేసేలా కృషి చేయాలని మండల పార్టీ కార్యవర్గంకు ఆయన సూచించినట్లు తెలిసింది. యాదమరిలో సైతం పార్టీని బలోపేతం చేయడానికి ప్రస్తుత నాయకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. స్తబ్దుగా వున్న వారిని గుర్తించి వారిని మళ్ళీ పార్టీలో క్రియాశీలం చేయడానికి ప్రస్తుత నాయకులు ప్రయత్నాలు చేపట్టారు.

# పేదల బియ్యం పక్కదారి!

**నారాయణవనం మండలంలో యధేచ్ఛగా తరలుతున్న రేషన్‌బియ్యం**
**మామూళ్ల మత్తులో రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులు**

పుత్తూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

నారాయణవనం మండలంలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ యధేచ్ఛగా జరిగిపోతోంది. నగరికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైనా ఒక వ్యక్తి కనుసన్నల్లో స్మగ్లింగ్ భాగోతం పక్కాగా నడుస్తోంది. ఒక వైపు స్థానిక నాయకులు దీనికి వత్తాసు పలుకుతుండగా, మరో వైపు దీనిని అరికట్టాల్సిన రెవెన్యూ, పోలీస్ శాఖాధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయారు. పర్యవసానంగా స్మగ్లర్లు పేదల బియ్యాన్ని పక్కదారి ఎట్టించి ప్రతి నెల లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని స్మగ్లర్లు వివిధ పద్ధతుల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ప్రత్యేకంగా వీరు నియమించిన సిబ్బంది నేరుగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఒక కేజీ బియ్యాన్ని 12 నుంచి 17 రూపాయల వరకూ కొంటున్నారు. ఒక కేజీకి రెండు రూపాయలు అదనంగా చెల్లించి వీరి నుంచి స్మగ్లర్లు కొనుగోలు చేసి వాటిని రైస్ మిల్లుల్లో పాలిష్ చేసి సన్న బియ్యంగా మార్చి బహిరంగ మార్కెట్లో ఒక కేజీ 35 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. అక్రమంగా కొనుగోలు చేసి రేషన్ బియ్యాన్ని నిల్వ వుంచడానికి నారాయణవనం మండలంలో రెండు గోదాములు నిర్వహిస్తున్నారు. ఇదే విధంగా పుత్తూరు మండలానికి సంబంధించి లబ్దిదారుల నుంచి అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని నారాయణవనం మండలంలోని గోదాముల్లోనే నిల్వ చేస్తున్నారు. ఒకొక్కసారి పుత్తూరులోని సివిల్ సప్లయిస్ గోదాము నుంచి నేరుగా బియ్యం తరలిస్తున్నట్టు తెలిసింది. రేషన్ బియ్యం కొనుగోలు, నిల్వ, అమ్మకాలు బహిరంగంగా జరుగుతున్నా రెవెన్యూ, పోలీస్ అధికారులు చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రతి నెల ఒక పోలీస్‌స్టేషన్‌కు రూ.40,000 వేలు, తహాశీల్దారు ఆఫీసుకు రూ. 30,000 వేలు లంచాలు ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయి. లంచాలు ముడుతుండడం వల్లే కళ్లెదురుగా జరుగుతున్న అక్రమ వ్యాపారాన్ని రెండు శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పాలిష్ చేసిన బియ్యాన్ని గతంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలించేవారు. ప్రస్తుతం బియ్యంతో తయారుచేసే (రైస్ వైన్) మద్యం ఫ్యాక్టరీలకు పేదల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. మద్యం తయారీకి బియ్యాన్ని పాలిష్ చేయాల్సిన అవసరం లేనందున స్మగ్లర్లకు రేషన్ బియ్యం అక్రమ తరలింపుతో కొంత వెసులుబాటు లభించినట్టయింది. ముఖ్యంగా నగరిలో తెలుగు దేశం పార్టీకి చెందిన వ్యక్తిగా పేరున్న ఒక నాయకుడు నారాయణవనం మండలంలో ఈ దందా కొనసాగిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు సైతం షరా మామూలుగా అపుడపుడు రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి చేసి ఏదో కేసులు లెక్క చూపించుకోవడం కోసమన్నట్టుగా నామమాత్రంగా కేసులు పెడుతున్నారు. రెవెన్యూ, పోలీస్, విజిలెన్స్ అధికారుల పరోక్ష సహకారంతో రేషన్ బియ్యం స్మగ్లింగ్ నిరాటంకంగా సాగిపోతోంది. ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

## రోడ్లను బాగుచేయాలి -విద్యార్థుల ధర్నా

పుంగనూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :



పట్టణం నుంచి రామసముద్రం వెళ్ళే మార్గంలో రోడ్లు దారుణంగా ఉన్నాయని వాటిని వెంటనే బాగుచేయాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీకళాశాలల విద్యార్థులు ఆందోళన చేశారు. నానాసాహెబ్‌పేటలోని మిషన్ క్రాస్‌వద్ద బిజెపి నాయకుడు పి.అయూబ్‌ఖాన్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దారులిలా దారుణంగా ఉండడం వల్ల ప్రజలు,విద్యార్థులు,వైద్యశాలకు వెళ్ళే వాహనాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొనాల్సి వస్తోందన్నారు. రోడ్డు మరమ్మతుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## 13మంది పేకాటరాయుళ్ళ అరెస్టు : రూ. 13.81లక్షలు స్వాధీనం



-పోలీసు సిబ్బందిని ప్రశంసించిన ఎస్పీ చందోలు

చౌడేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

బోయకొండ అటవీ ప్రాంతంలో పేటాక స్థావరంపై దాడి చేసి 13మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ. 13,81,050లు స్వాధీన పరచుకొన్నట్లు పలమనేరు డిఎస్పీ ప్రభాకర్ తెలిపారు. ఆయన కథనం మేరకు...కృష్ణాపురం సమీపంలోని బోయకొండ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో పేకాటస్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో వివిధ ప్రాంతాలకు చెందిన 13మందిని అరెస్టు చేసి వారి నుంచి నగదుతోపాటు 20ద్విచక్రవాహనాలను స్వాధీన పరచుకొన్నామని డిఎస్పీ ప్రభాకర్ వివరించారు. మదనపల్లి మల్లికార్జున అనే అర్జున్‌రెడ్డి, పుంగనూరు సుగాలిమిట్ట బాలాజీ నాయక్, నాగేంద్రనాయక్, చదళ్ళ అక్కులరెడ్డిలు పరారీలో వున్నారనీ పేకాటకు వారే సూత్రదారులుగా తెలిసిందన్నారు. ఆ4గురిని అరెస్టు చేసేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో పట్టుకోవడం చౌడేపల్లి పోలీస్‌స్టేషన్ చరిత్రలో ఇదే ప్రథమం. గతంలో సిఐ కంజాక్షన్ హయాంలో రూ. 9లక్షల మొత్తంలో జూద మాడుతున్న పలువురిని అరెస్టు చేసారు. ఇంత పెద్దమొత్తంలో జూదాన్ని పట్టుకొన్న పలమనేరు డిఎస్పీ ప్రభాకర్, పుంగనూరు రూరల్ సిఐ రామ్‌భూపాల్, పలమనేరు ఐడి పార్టీ సిబ్బంది. ఎస్‌ఐ శ్రీనివాసులు నాయుడు, పోలీస్‌కానిస్టేబుళ్ళు అల్లావుద్దీన్, యల్లప్ప, రెడ్డెప్ప, వెంకట్రమణ, అశోక్, శశిధర్, ఎస్‌బి మధుసూధన్‌రెడ్డి, చౌడేపల్లి పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ప్రశంసించారు.

## ఘనంగా తంగరాజు జన్మదిన వేడుకలు

పాలసముద్రం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం యువత కార్యనిర్వాహక కార్యదర్శి తంగరాజు జన్మదిన వేడుకలను పాలసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ల గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుండి వేడుకలు ఘనంగా సాగాయి. జీడీ నెల్లూరు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. తంగరాజు జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేకులను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు సాంబశివన్, మండల మాజీ అధ్యక్షుడు శీను రాజు, ఎక్స్ ఎంపిటిసి బాబునాయుడు,నాయకులుగోపిరాజు,ఏలుమలై, సతీష్, చంద్రబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దిగువమాఘంలో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

తవణంపల్లె, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



మండలంలోని దిగువమాఘంలో మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారులు టి.ప్రియాంక, టిఎస్.మోహన్వేలు, పి.వినయ్‌కుమార్, పి.కేశవనారాయణల ఆధ్వర్యంలో మండల వైద్య సిబ్బంది, అరగొండ అపోలో నర్సింగ్ కళాశాల విద్యార్థినిలచే దిగువ మాఘంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా 'కాలుష్యాన్ని నివారించు-పర్యావరణాన్ని కాపాడు' 'ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పు' 'మొక్కలు నాటండి-పర్యావరణాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజశేఖర్, నిర్మలమ్మ, ఆరోగ్య కార్యకర్త సుబ్రమణ్యంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ల మెగా శిబిరం

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

చిత్తూరు పట్టణం, గాంధీరోడ్డులోని లిటిల్‌రోస్ హైస్కూల్ ప్రాంగణం నందు గ్లోబల్ స్పిరిచ్యువల్ ట్రస్ట్, బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈనెల 15వ తేదీ ఆదివారం ఉచిత కంటి ఆపరేషన్ల మెగా శిబిరంను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ డా.బి.గోపాలక్రిష్ణమూర్తి తెలిపారు. కంటి సంబంధ సమస్య నిపుణులచే కంటి పరీక్షలు నిర్వహించి. ఆపరేషన్లకు అర్హులైన వారిని బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్ నిర్వహించి వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఆపరేషన్లకు అర్హులైన వారు తమతో పాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ 9440266653ను సంప్రదించాలని కోరారు.

## పివికెయన్ కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం

– ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:



విద్యార్థుల ప్రతిభకు పట్టం కడుతూ, సుదీర్ఘ చరిత్ర కలిగిన పివికెయన్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం పివికెయన్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కళాశాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ మొదటి సమావేశానికి ఎమ్మెల్యే గౌరవ అధ్యక్షుని హోదాలో హాజరయ్యారు. ఎంతోమందికి విద్యాబోధన చేసి వారి ఉన్నతికి పట్టుకొమ్మలా నిలిచిన పివికెయన్ కళాశాలను భవిష్యత్తులో చిత్తూరు జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం కళాశాల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపైన కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ రామక్రిష్ణ, కళాశాల కమిటీ అధ్యక్షురాలు, ప్రిన్సిపాల్ జీవన్‌జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మీరాసాహెబ్, సభ్యులు గురజాల చెన్నకేశవులనాయుడు, పార్థసారధి, ఎన్ చంద్రశేఖర్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## దాతలు అందచేసిన సైకిళ్లు, చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:



చిత్తూరుపట్టణం, బియస్ కన్నన్ ప్రభుత్వ పాఠశాల నందు కణ్ణన్ జయంతిని పురస్కరించుకొని దాతలు అందజేసిన సైకిళ్లు, ఉత్తమ ప్రతిభ కనబరచిన పేద విద్యార్థులకు చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించాలని తన సొంత స్థలాన్ని పాఠశాల, కళాశాలను నిర్మించడానికి కేటాయించిన స్వర్గీయ బియస్ కణ్ణన్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అలాగే కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పూల సుబ్రమణ్యం సైతం పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వవిద్యార్థుల సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘ అధ్యక్షుడు పూల సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పూర్వ విద్యార్థిని మాజీ మేయర్ కఠారి హేమలత, కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే

చిత్తూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్లు, జూనియర్ డాక్టర్ల విన్నపం మేరకు తేనీరు, తినబండారాల దుకాణాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ యుద్ధప్రాతిపదికిన మంజూరు చేయించి, గురువారం ఆయన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసాయి కేఫ్‌ను ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు వందలాది మంది రోగులు, వారి బంధువులు, వీరితో పాటు డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు వస్తూ వుంటారని, వారి సౌకర్యార్థం తేనీరు దుకాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్, అపోలో ఆసుపత్రి ఇన్‌ఛార్జీ నరేష్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్, సంధ్యారాణి, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొంది అంగన్‌వాడీలో పోషణ్ కార్యక్రమం

పుంగనూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :

మండలంలోని నెక్కొంది అంగన్‌వాడీకేంద్రంలో గురువారం పోషణ్‌మా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కల్పన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆరునెలల వయసు పిల్లల తల్లి నుంచి ఆరేళ్ళ పిల్లల తల్లుల వరకు ఎలాంటి ఆహారపోషణ అందించాలనే విషయంపై ఏర్పాటు చేసిన ఆహార ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు తల్లులకు పిల్లలకు ప్రధాన ఆహారవనరుగా శక్తిని అందచేస్తుందన్నారు. కేంద్రం ద్వారా ఇచ్చే బాలామృతంను పాలు కలిపి ఇవ్వడం వల్ల పిల్లలకు పోషకాహారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉష,జయలక్ష్మి,అమరావతి,చెన్నమ్మలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## కార్వేటినగరంలో పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయండి

కార్వేటినగరం,సెప్టెంబరు 12 ప్రభాతవార్త:

సంస్థానాధీశులు పరిపాలించిన ప్రాంతం కార్వేటినగరం.ఒకప్పట్లో కార్వేటినగరం సమితికి కేంద్రంగా వుండేది. 14కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో వుండడం గమనార్హం.కార్వేటినగరంలో జిల్లా విద్యాశిక్షణా సంస్థ,ప్రభుత్వ ఐటిఐ,డిగ్రీ,ఇంటర్ కళాశాలలు,ప్రభుత్వ హైస్కూల్‌లు, ప్రపంచంలోనే రెండవస్థానంలో వున్న స్కంధపుష్కరిణి,టిటిడి ఆలయం,సంస్థానాధీశులు నిర్మించిన లక్ష్మీమహల్,సబ్ ఇన్స్‌పెక్టర్,సర్కిల్ ఇన్స్‌పెక్టర్,అటవీశాఖ,సబ్-రిజిస్టర్ కార్యాలయాలు వున్నాయి.వారంలో గురువారం రోజు మాత్రం కార్వేటినగరంలో వారపుసంత నిర్వహిస్తారు. ఈ కార్యాలయాల పనులపై, పర్యాటక విషయాలపై ప్రజలు వస్తూ పోతూ వుంటారు. వీరికి ప్రాథమిక సౌకర్యమైన పబ్లిక్ టాయిలెట్ లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.రాజకీయ నాయకులు వస్తూ పోతూ వుంటారే తప్ప ప్రజలకు అవసరమైన సమస్యను గుర్తించి తీర్చలేక పోతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాగా సంబంధిత అధికారులు మేజర్ పంచాయితి అయిన కార్వేటినగరంలో ప్రజలకు సౌకర్యగా వున్న స్థలాన్ని గుర్తించి పబ్లిక్ టాయిలెట్‌ను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## వరద బాధితులకై బిసిఎస్ విద్యాసంస్థలు రూ.5లక్షల విరాళం

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



విజయవాడ వరద బాధితుల సహాయార్థం కుప్పంలోని బిసిఎస్ విద్యా సంస్థల యాజమాన్యం ముందుకు వచ్చింది. తమ విద్యా సంస్థల తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి ఐదు లక్షల రూపాయల విరాళాన్ని అందిస్తున్నట్లు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ ప్రకటించారు. యాజమాన్యం తరపున మూడు లక్షలు, అధ్యాపకులు, విద్యార్థుల తరపున రెండు లక్షలు అందిస్తామన్నారు.వరదలతో ప్రజలకు అపారనష్టం కలిగినందుకు తమవంతు సేవా దృక్పథ ంతో ఈ సాయం అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిఇఒ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, హెచ్ఒడి డా॥ కోదండరామయ్య, పిఆర్వో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్యం.. పరిశుభ్రతపై అవగాహన

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక మోడల్ కాలనీ సాయిబాబా స్కూల్‌లో విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై ఎంఎల్‌హెచ్ఒ ధరణి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పరిసరాల శుభ్రతపై వివరించారు. పిల్లలు భోజనం తినే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. అలాగే జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం విజి, ఆశ వర్కర్లు శాంతి, శశికళ, మోహన, స్కూల్ కరస్పాండెంట్ జివి రవికుమార్, ఉపాధ్యాయులు రజియా బేగం, నవ్య, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీనిధులతో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలి



– జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కుప్పం మండలంకు మంజూరు చేసిన జడ్పీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు సూచించారు. గురువారం కుప్పం మండల పరిషత్ కార్యాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సాయిలహరితో మాట్లాడారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడుపల్లె జడ్పీటిసి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఎంపిపి అభ్యర్థి స్వాతి రాజగోపాల్ రూ.లక్ష విరాళం

కుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకువస్తున్నారు. కుప్పం మండల ఎంపిపి అభ్యర్థి స్వాతి రాజగోపాల్ గురువారం తమ వంతుసాయంగా రూ.1,01,111లను విరాళ ంగా చెక్కు రూపంలో స్థానిక తెదేపా కార్యాలయంలో అందజేశారు. తెదేపా ఇన్‌చార్జ్‌పిఎస్ మునిరత్నం, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, సలహాదారు నరేష్ చారి పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సూళ్లూరుపేటలో 441వ నేత్రదానం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు గురువారం 441 నేత్రదానం అందింది. చాకలివీధికి చెందిన సేగు వీరమ్మ మృతిచెందడంతో ఆమె కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రాల నుంచి కార్నియాలను సేకరించారు. ఈ కార్నియాలను చెన్నై శంకర్ నేత్రాలయకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రశేఖరపురంలో పోషకాహార మాసోత్సవాలు

కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామంలో గురువారం పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఒ మునికుమారి, సూపర్‌వైజర్ కవిత పోష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరునెలల తర్వాత తప్పకుండా బిడ్డకు అనుబంధ పోషకాహారం ఇవ్వాలన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి రెండేళ్ల లోపు మానసిక, శారీరక ఎదుగుదలలో లోపం రాకుండా ఉండాలంటే తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం తప్పకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేలంగణి, ఎఎన్ఎం నాగ జ్యోతి, ఆశా కార్యకర్త నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు రమణమ్మ, మంజుల, కోటేశ్వరి, పద్మ, నాగమణి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## బయ్యావారికండ్రిగలో పోషకాహార మహోత్సవాలు

చిట్టమూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



చిట్టమూరు మండలం బయ్యావారికండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషకాహార మహోత్సవ వేడుకలు ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఈ మహోత్సవాలు సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు చిట్టమూరు సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ తెలిపారు. ఇందులో భాగంగా పోష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని తద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. సెక్టార్ పరిధిలోని బయ్యావారికండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా తల్లులు, పిల్లలు, గర్భిణులకు అవసరమైన పోషక విలువలు కలిగిన సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంపై ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మతో పాటు అరవపాలెం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, రమణమ్మ, సుగుణమ్మ, పద్మమ్మ, బివి రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘంచే మహాజన సభ

చిల్లకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



చిల్లకూరు సహకార సంఘం కార్యాలయం వద్ద గురువారం ఇంచార్జి సిఈవో రామానాయుడు ఆధ్వర్యంలో చిల్లకూరు సహకార సంఘం కార్యాలయం వద్ద సభ్యులతో మహాజన సభ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రైతులకు రుణాలను తీసుకుని సరైన సమయంలో తిరిగి చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సిఈవో రామానాయుడు మాట్లాడుతూ సంఘంలో సభ్యత్వం కలిగి గత రెండేళ్లుగాగా సంఘంతో ఎలాంటి లావాదేవీలు జరపని ఆధార్ ఫోన్ నెంబర్ లేని 2617 మంది సభ్యులను తొలగించుటకు తీర్మానించామని, వారి యొక్క షేర్ ధనమును అనుమతి ఖాతాలో ఉంచి వారు కోరిన మీదట వారి యొక్క షేర్ ధనమును వాపస్ చేయుటకు తీర్మానించారు. సహకార సంఘంలో సభ్యత్వం తీసుకున్న రైతులు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ అడంగల్ ఈకేవైసి చేసుకోవాలని వారు తెలిపారు. అలా చేయకుంటే సంఘంలో సభ్యత్వం తొలగించడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంకు సంఘ మాజీ చైర్మన్ పట్టాభిరెడ్డి, నాయకులు కోట సతీష్, మేఘనూరు వెంకట కృష్ణయ్య, అన్నంబాక సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, ఇతర నాయకులు, రైతులు సంఘాల సిబ్బంది బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతులు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి

సిడిపిఒ మెహబూబీ



గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

గర్భవతులు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సిడిపిఒ మెహబూబీ సూచించారు. గూడూరు పట్టణంలోని విఘ్నేశ్వర పురం సెక్టార్ పరిధిలో గురువారం పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఒ మెహబూబీ తల్లులు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ చెంచులక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో

నిత్యవసర వస్తువులు అందజేసిన ఎమ్మెల్యే

గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



విజయవాడ వరద బాధితుల సహాయక చర్యలలో భాగంగా 43వ డివిజన్‌లో సుమారు 7 లక్షల రూపాయిలతో 5 వేల కుటుంబాలకు చీరలు, టవల్స్, మస్కిటో కాయిల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ సహాయక చర్యలలో భాగంగా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు ఇక్కడ ప్రాంతంలో పర్యటించి బాధితులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. గత 2 రోజుల నుండి ఒక్కడ స్థానిక నాయకులతో కలిసి పర్యటిస్తూ బాధితులకు కావాల్సినవి అందించారు. మా నియోజకవర్గం నాయకులు గూడూరు మండలం నుండి 2.70 లక్షలు, వాకాడు మండలం నుండి 2 లక్షలు, చిల్లకూరు మండలం నుండి 11,500, ఇలా సుమారు ఏడు లక్షల రూపాయిలతో ఈ డివిజన్ నందు 5000 కుటుంబాలకు చీరలు, టవల్స్, మస్కిట్ కాయిల్స్‌ను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు సూధన్ రెడ్డి, మద్దాలి సర్వోత్తమ రెడ్డి, సతీష్ రెడ్డి, హరీష్ నాయుడు, నెలటూరు చిరంజీవి, చిట్టేటి కీరవాణి, పల్లమాల అనిల్, మల్లి పాపాయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో పిచ్చి మొక్కలు

వాకాడు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



వాకాడు తహశీల్దార్ కార్యాలయాలు ఉన్నప్పటికీ ముళ్ళ, పిచ్చి మొక్కలు పొదలు పొదలుగా ఉన్నాయి. ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమం జరుగుతుంది. మండల పరిషత్ కార్యాలయానికి పలువురు వస్తూ పోతూ ఉంటారు. ఎన్ఆర్‌జిఎస్, ఇందిరా క్రాంతి పథకం కార్యాలయం, ఎక్సైజ్ కార్యాలయం, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, అగ్రికల్చర్ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయం ఉన్నాయి. అధికారులు కానీ, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకున్న దాఖలు లేవు. ప్రతి రోజు ఏదో ఒక సమయంలో విష సర్పాలు కళ్ల ముందే తిరుగుతున్నా ఏ క్షణం ఏం జరుగుతుందని కార్యాలయానికి వచ్చిన ప్రజలు భయం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులుగాని కార్యాలయం ఆవరణలోని ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊనుగుంటపాళెంలో పిఎసీఎస్ మహాజనసభ సమావేశం

కోట,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కోట మండలం ఊనుగుంటపాళెం గ్రామంలో పిఎసిఎస్ మహాజన సభ సమావేశం సంఘ పర్సన్ ఇన్‌చార్జ్ పి.మహేష్ సింగ్, అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సంఘం నందు సభ్యత్వం కలిగి ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరపనటువంటి 220 మంది సభ్యులును సభ్యత్వం ను తొలిగించి వారి షేర్‌దినమును సంఘ అనామత్ ఖాతాలో ఉంచుటకు ఆమోదించి తీర్మానించడమైనదిని సిఈఒ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లాలోని ఊనుగుంటపాళెం పిఎసీఎస్‌ను పైలెట్ ప్రాజెక్టు కింది కంప్యూటరైషన్ చేయడం పూర్తి చేయడం జరిగిందని శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మేనేజర్‌పి.సాయి కేశవరావు,సూపర్ వైజర్ జె.వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు కె.మనుమంత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఎంపిపి భాస్కర్ రెడ్డి

బాలాయపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కామినేని గోపిని ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఎస్ఐకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం జగన్ రామకుమార్ రెడ్డి భేటీ



**వెంకటగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాస గృహంలో గూడూరు డివిజన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా ఉండాలని సూచించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుండే అందరూ చురుగ్గా పనిచేయాలని జగన్మోహన్ రెడ్డి నాయకులకు చెప్పారు. వాళ్ల సమస్యలను నాయకుల్లో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని నష్టం

గూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఏచూరి సీతారం మరణం దేశానికి తీరని నష్టమని గూడూరు సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మేధావి పేదల పక్షపాతి మంచి వక్త, పోరాట యోధుడని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సిపిఎం సీనియర్ నాయకులు పుట్ట శంకరయ్య, పామంజీ మణి, సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, శ్రీనివాసులు, వెంకట్ రావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన బిజేపి నేతలు

వాకాడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను గురువారం గూడూరు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, బిజెపి నేతలు పనబాక కోటేశ్వర రావు, నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పురుషోత్తం రెడ్డి గూడూరు నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో బీజేపి నేతలు అన్ని విషయాలు తెలియపరిచారు.

## రైతుల సేవలల్లో సిద్దవరం సొసైటి

**కోట,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** రైతులకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తూ రైతుల సేవల్లో సిద్దవరం సొసైటి ముందు వరుసలో ఉందని పర్సన్ ఇన్‌చార్జ్ సి.మహేష్‌సింగ్ అన్నారు. గురువారం సిద్దవరం సొసైటిలో పర్సన్ ఇన్‌చార్జ్ మహేష్ సింగ్ అధ్యక్షతన మహాజన సభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఈఒ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సబ్సిడిలో పొందాలంటే సొసైటి పరిధిలోని ప్రతి రైతు కేవైసీ చేసుకోవాలని కోరారు. ఈ పిఎసిఎస్ నందు కార్‌పాస్ట్‌టాగ్, విద్యుత్ బిల్లులు చెల్లించుటకు అవకాశం ఉందన్నారు.కంప్యూటరైజేషన్ చేస్తుందన రైతులు తప్పని సరిగా వారి ఆధార్ కార్డు, భూమి వివరాలు ఫోటోలును కార్యాలయలంలో ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో సూపర్ వైజర్ జె.వెంకటేశ్వర్లు ,మాజీ చైర్మెన్ దూవ్వూరు రామలింగారెడ్డి, పేర్నాటి ఆనందరెడ్డి, దూవ్వూరు చెంచురెడ్డి, దూవ్వూరు ధ్రువకుమార్ రెడ్డి, దూవ్వూరు సాయి భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన ఎస్టీయు నేతలు

**కుప్పంరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఎస్టీయు ఉపాధ్యాయ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యనిధి ఖాతాల సమస్య జిల్లాలో పరిష్కారం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవడం పట్ల కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయు నేతలు ధోని శ్రీనివాసన్, చంద్రశేఖర్, కెవి శ్రీదేవి, సుబ్బరాం పాల్గొన్నారు.

## వరద బాధితులకు లయన్స్‌క్లబ్‌చే ముప్పై వేల విరాళం

**కుప్పంరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితుల సహాయార్థ ం కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు ముప్పైవేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని కుప్పం తెదేపా సలహాదారు నరేష్ చారికి అందించారు. కార్యక్రమంలో డా॥ మహేష్, సోమశేఖర్, సత్యేంద్రశేఖర్, కెసి ఆస్పత్రి వ్యవస్థాపకులు చౌడప్ప, సెల్వం, డా॥ మంజునాథ్, డా॥ చైతన్య, డా॥ బాలాజీ, శివ, ప్రసాద్, శివ ప్రసాద్, మణి పాల్గొన్నారు.



## వరదబాధితులకోసం విరాళాల సేకరణ

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

విజయవాడ వరదబాధితుల సహాయార్థం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో గురువారం పట్టంలోని ఇంటింటికి వెళ్ళి విరాళాలు సేకరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం ఉన్నత పాఠశాలకు చెందిన 50మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఇంటింటికి వెళ్ళి వరదబాధితులకు సాయం కోసం విరాళాలు సేకరించారు. మొత్తం రూ.35వేలు రాగా జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ టి.రమేష్‌బాబుకు అందించారు. విరాళాన్ని డిడి తీసి సిఎం సహాయనిధికి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సౌభాగ్యలక్ష్మి, జిల్లా యువజన విభాగం చైర్మన్ షేక్ అజారుద్దీన్, సహాయ కమిషనర్ పార్వతీ, గైడ్ కెప్టెన్ సరిత, నిర్మల, స్కౌట్ మాస్టర్ యోగానందం, లీడర్లు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళాకారుల సమస్యలను పరిష్కరిస్తాం

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



హస్తకళాకారుల సమస్యలను పరిష్కరిస్తామని హస్తకళ చేనేత జౌళిశాఖ దక్షిణ భారతదేశ ప్రాంతీయ కార్యాయ డైరెక్టర్ లక్ష్మణరావు తెలిపారు. ఈసందర్భంగా కళాసృష్టి కార్యదర్శి గుమ్మిడిపూడి దశరధాచారి మాట్లాడుతూ ఎర్రచందనం చెక్క, మరియు ఇతర ముడిసరుకులు హస్తకళలు (కొయ్యబొమ్మలు కళాకారులు మరియు కలంకారి కళాకారులు) స్థిరత్వం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం లక్ష్మణరావుతో పాటు తిరుపతి హెచ్ఎస్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి మరియు హెచ్‌పిఓ దీపక్‌కుమార్ హస్తకళాకారులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాకారులు జి.బాలాజీ, సత్యనారాయణ జాతీయ అవార్డు గ్రహీతలు చెంగల్రాయులు, రాష్ట్ర అవార్డు గ్రహీత మరియు గణేష్ ఆచారి, టి.దొరస్వామి, పి.రాజేంద్ర, పి.శేఖర్ ఈ.మునిరాజ, జి.వినయ్‌లు కొయ్యబొమ్మల కళాకారులు మరియు కలంకారి కళాకారులు జి.మునిలక్ష్మి, మరియు కె.మహేశ్వరి జి.గీత, కుమారి, ఏ.మాధవిలతోపాటు కొయ్యలక్కపిడతల కళాకారులు ఏ.రజాలీబేగంలతో పాటు కర్లపూడి కళాకారులు కూడా పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం

చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



గర్భవతులు, బాలింతలు రోజూవారీ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యంతో జీవిం చగలరని ఆర్‌హెచ్‌టిసి డాక్టర్ ఐ.యుగంధర్ అన్నారు. స్థానిక గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఆహారంలో పిండి పదార్ధాలు కలిగిన బియ్యం, గోదుమలు, దుంపలు, చిరుధాన్యాలు, మాంసకృతులైన పాలు, గుడ్లు, చేపలు, మాంసం, పప్పుదినుసులు, క్రొవ్వు కలిగిన నూనెలు, నెయ్యి, జున్ను, కోవా, విటమిన్లు, ఖనిజలవణాలు ఆకుకూరలు, కూరగాయలు వంటివి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రేవతి, డాక్టర్ సౌమ్యప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.టాటాబాయి, సూపర్‌వైజర్ ప్రమీల, నారాయణ, ఏఎన్ఎంలు, పద్మావతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి చేతివృత్తులు దోహదం



రాస్ మహిళా సంఘాల సంచాలకులు నాగరాజు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి చేతి వృత్తులు దోహదపడగలవని రాస్ మహిళా సంఘాల సంచాలకులు నాగరాజు అన్నారు. గురువారం బ్రాహ్మణ కాల్వ హరిజన వాడలో రాస్ పొదుపు సంఘాల సభ్యులకు ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు చేతివృత్తుల్లో శిక్షణ తీసుకున్న సభ్యులు బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని చిన్న చిన్న యూనిట్లు స్థాపించుకోవచ్చన్నారు. తాము తయారు చేసిన ఉత్పత్తులను పొదుపు సంఘాల ద్వారా విక్రయించి ఆర్థికంగా బలోపేతం కాగలరన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ శిక్షణా సంస్థాన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ హరిబాబు, నాగేశ్వరావు, మునిరాజు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## గోపి కుటుంబానికి పులివర్తి వినీల్ పరామర్శ

రామచంద్రాపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గోపి కుటుంబాన్ని గురువారం టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ పరామర్శించారు. అనుపల్లికి చేరుకున్న ఆయన కర్మక్రియల్లో పాల్గొని గోపి చిత్రటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన ఒక యువ కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, మాజీ ఎంపిపి బింధుమాదవి, టిడిపి నాయకులు జనార్ధన్ చౌదరి, పంతల వెంకటేష్, విజయ్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఆర్థిక ప్రగతి

డివైఈఓ బాలాజీ



రామచంద్రాపురం, సెప్టెబర్ 12 ప్రభాతవార్త:

విద్యతోనే కుటుంబాలు ఆర్థిక ప్రగతిని సాధించగలవని తిరుపతి డివైఈఓ బాలాజీ అన్నారు. గురువారం కుప్పం బాదూరు జడ్పీహెచ్ఎస్‌లో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థి సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రధమ మెట్టు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యశించే పేద విద్యార్థులకు దాతలు ఆర్థిక సహాయం అందించి సహకరించాలని కోరారు. తహశీల్దార్‌వెంకటరమణ, ఎంఈఓ మార్కొండేయులు, హెచ్ఎం సుజన కుమారి, పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంకు మద్దతుగా నియోజక వర్గంలోని ఏడు మండలాల నుండి దళిత నాయకులు, వరదయ్యపాలెం మండలంలోని 28 పంచాయితీల దళిత మహిళలు దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి బస్టాండ్ సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మైకు నందయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిమూలం అమాయకుడని, కావాలని ఈ ట్రాప్‌లో దింపి ఆయనకు రాజకీయ సమాధి కట్టాలని చూస్తున్నారన్నారు. వరలక్ష్మి రిలీజ్ చేసిన వీడియో కానీ హైదరాబాదులో ఆమె ఇచ్చిన ప్రెస్ మీట్‌లో గాని అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వీటిని అన్నిటిని నిగ్గు తెల్చే పనిలో ఇటు ప్రభుత్వం అటు పోలీసులు చూడాలని ఆమె పై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు కఠినంగా తీసుకోవాలని బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి వరదయ్యపాలెం సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, కరుణాకర్ నాయుడు, గంగాధరం, వెంకటయ్య, కోటి, చిరంజీవి, చెల్లయ్య, శంకర్, మురళి, రమణయ్య, ఆటో అంకయ్య, పుట్టయ్య, సత్యవేడు నియోజకవర్గ ఏడు మండలాల దళిత నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. భారీ సంఖ్యలో దళిత మహిళాలు, దళితనాయకులు, అగ్రకుల నాయకులు పాల్గొన్నారు.

## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిక్కం సిద్ధ ఔషధ నేత్ర చికిత్స

**వరదయ్యపాలెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కలిక్కం సిద్ధ ఔషధ నేత్ర చికిత్స విశేష స్పందన లభిస్తుంది. ప్రతి రెండవ, నాలుగవ గురువారాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని బత్తల వల్లం ఏకం ఆలయ ప్రాంగణంలో గురువారం 150 మంది కలిక్కం సిద్ధ ఔషధ నేత్ర చికిత్స వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ దాసాజీ మాట్లాడుతూ కలిక్కం అనేది సిద్ధ వైద్యంలో కంటి వైద్యం సిద్ధులు సంప్రదాయబద్ధంగా ఉపయోగించే కొన్ని అరుదైన మూలికల సారాలను కళ్లలో పూయడం వల్ల దద్దుర్లు, గజ్జి, రింగ్‌వర్మ్, మొటిమలు, నల్ల మచ్చలు, దురద, సోరియాసిస్, విషయం కాటు వంటి చర్మ సంబంధిత వ్యాధులను నయం చేస్తుందన్నారు. దగ్గరి చూపు, దూరదృష్టి, మచ్చల క్షీణత, గ్లాకోమా, రెటీనా, తలనొప్పి కళ్ళలో నీరు కారడం వంటి వాటి నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. మరెన్ని వివరాలకు 96425886467 పరంపరై వైద్యర్ కైలై కె. ముత్తుకృష్ణన్ కుమారుడు చెన్నైకి చెందిన క్యాంప్ కండక్టర్ ఎం. సతీష్ సంప్రదించవచ్చున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రామకుప్పం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో రాజుపేట రోడ్ సమీపంలో టాటా ఏస్ లారీ ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కుప్పం వైపు నుంచి టెంకాయలలొడ్డుతో పలమనేరుకు చెందిన బషీర్ వాహనం నడుపుతూ వస్తున్నాడు. అదే సమయంలో వాహనం టైరు పగిలి అదుపుతప్పి కుప్పం వైపు వెళ్తున్న పాల లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బషీర్ కుడి కాలు విరిగింది. స్థానికులు 108లో ఆస్పత్రికి తరలించారు.

## వరద బాధితులకు కూరగాయలు.. నిత్యావసరాలు వితరణ

వి.కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు గాను స్థానిక పూల వ్యాపారులు, మొబైల్ ఫోన్ వ్యాపారులు, వెంకటేశ్వర ట్రాన్స్‌పోర్ట్ వారు 13టన్నుల కూరగాయలు, నిత్యావసరాలను విజయవాడకు లారీ ద్వారా తరలించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు ఎఎం రంగనాథ్, భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో గోవా మంత్రి

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సేవలో గోవా కు చెందిన మంత్రి కుటుంబసభ్యులతో రాహు కేతుదోష నివారణ పూజలను జరుపుకున్నారు. ఇటీవల కాలంలో భారత దేశంలోని నలుమూలల్లో ఉన్న నాయకులు ఇక్కడి ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం గోవా రాష్ట్ర ఆరోగ్య మరియు టౌన్ కంట్రీ ప్లానింగ్, ఉమెన్ అండ్ చైల్డ్ ప్లానింగ్ అర్బన్ డెవలప్‌మెంట్ మరియు అటవీశాఖ మంత్రి విశ్వజిత్‌రానే వారి కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్ఎన్ మూర్తి వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో జరుపుకునే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరటంతో ఇఓ ఆదేశాల మేరకు ఆలయాధికారులు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణంయాదవ్, టెంపుల్‌ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

## చిట్టత్తూరులో కన్నుల పండువగా నిమజ్జనం

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో కన్నుల పండువగా వినాయక చవితి సంబరాలు నిర్వహిస్తున్నారు. ఎక్కడి కక్కడ యువకులు చవితి సంబరాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం నిమజ్జనం కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. గ్రామంలోమూడు చోట్ల వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసారు. గురువారం ఓ వినాయకుని నిమజ్జనానికి సంబంధించి యువకులు డిజె మ్యూజిక్‌ను ఏర్పాటు చేసి ఆడుతూ పాడుతూ నాట్యాలు చేసుకుంటూ ముందుకు సాగారు. మరో గణపతిని 9వ రోజు నిమజ్జనానికి సన్నాహాలు చేస్తున్నారు.

## మండలానికొక డయాల్సిస్ కేంద్రాన్ని మంజూరు చేయండి

ఆరోగ్యశాఖ మంత్రికి ఎంఎల్ఏ వినతి



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రతి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్కొక్క డయాల్సిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గురువారం వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను కలసి అభ్యర్థించారు. విజయవాడలో చోటు చేసుకున్న విపత్తులో సహాయకార్యక్రమాలను సమీక్షించుటకు రాష్ట్రంలోని అందరు ఎంఎల్ఏలను అందుబాటులో ఉండాలంటూ ఒక్కొక్కరికి ఒక్కొక్క వార్డును కేటాయించారు. ఓ వైపు వరద సహాయ కార్యక్రమాలను సమీక్షించుకుంటూ మరో వైపు తన నియోజకవర్గానికి సంబందించిన అభివృద్ధిపై దృష్టి సారించారు. తన నియోజకవర్గంలో ఏ ఏ అభివృద్ధి పనులు కావాలో సంబంధిత మంత్రులతో చర్చిస్తున్నారు. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడుతూ గతంలో 2014-19 అప్పటి మంత్రి శ్రీనివాసులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన డయాల్సిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. నేడు ఆ డయాల్సిస్ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రికి వివరించారు. ముఖ్యంగా తొట్టంబేడు మండలంలో డయాల్సిస్ రోగులు అధిక సంఖ్యలో ఉన్నారని వారికోసం ఓ డయాల్సిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఈ ప్రతిపాదనను అమలు చేస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిసింది.

## రైల్వే స్టేషన్లో ఆకస్మిక తనిఖీలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తుల భద్రత దృష్ట్యా వన్‌టౌన్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వన్‌టౌన్ సిఐ డి.గోపి వారి సిబ్బందితో రైల్వే స్టేషన్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇక్కడకు వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా రైల్వేస్టేషన్ ఆర్‌టిసి బస్టాండులలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసారు. మఫ్టీపోలీసులను నిఘూగా ఏర్పాటు చేసారు. గురువారం రైల్వే స్టేషన్‌లోని వేయిటింగ్ రూంలతో పాటు కొందరు అనుమానితులైన ప్రయాణీకుల బ్యాగులను తనిఖీ చేసారు. స్టేషన్ సిబ్బందిని అప్రమత్తం చేసారు. ఏదైనా సమాచారం ఉంటే వెంటనే తనకు కాల్ చేయాలని సిఐ గోపి స్టేషన్ బాధ్యులకు సూచించారు.

## దేశం నాయకుని మృతి బాధాకరం

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని కొణతనేరి పంచాయతీ గుర్రప్పనాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్‌నాయకులు సుబ్రమణ్యంనాయుడు గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందడంతో ఆయన భౌతిక కాయానికి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గాలిమురళీనాయుడు, ఎస్సీ విదిలీప్‌నాయుడు, సర్పంచ్ బాలాజీనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గోగినేని భాస్కర్‌నాయుడు, శేఖర్‌నాయుడు, జనార్ధన్‌నాయుడు, ప్రకాష్‌నాయుడు, సురేష్‌నాయుడు, సుధాకర్‌నాయుడు, వెంకటమునినాయుడులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి వారి కుటుంబసభ్యులకు చరవాణి ద్వారా సానుభూతి తెలిపి పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## వరదప్రభావిత ప్రాంతాల్లో సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి విజయవాడలోని 64వ డివిజన్‌లో వరదప్రభావిత ప్రాంతాలను ఇండ్లను పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేస్తూ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఎన్నడూ లేని విధంగా విజయవాడను వరద ముంచెత్తడంతో మంత్రులు, ఎంఎల్ఏలతో పాటు అక్కడే ఉంటూ సిఎం వారికి కేటాయించిన విధులను నిర్వహిస్తూ ప్రజలకు కావాల్సిన సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా?లేదా చూస్తున్నారు. వైద్యశిబిరాలు, పారిశుద్యం, విద్యుత్ సమస్యలను పర్యవేక్షిస్తూ అధికారులతో కలసి సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. డివిజన్‌లో ఉన్న ప్రజలకు భోజనసౌకర్యాలను కల్పిస్తున్నారు.

## ఉపాధ్యాయులే సమాజానికి దిశా నిర్దేశకులు

తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



ఉపాధ్యాయులే సమాజానికి దిశా నిర్దేశకులని పిళ్ళారి పౌండేషన్ వ్యవస్థాపకులు దివంగత పిళ్ళారిదురా ్రపసాద్ కుమార్తె అమరావతి అన్నారు. గురువారం సరస్వతీబాయి ఉన్నత పాఠశాలలో పిళ్ళారిపౌం డేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడుతోపాటు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన 12మందిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. జాతీయ అవార్డు అందుకన్న ఊరందూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కూనాటి సురేష్ మాట్లాడుతూ 21వ శతాబ్దం అనుగుణంగా విద్యార్థులతో కలసి విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు కూనాటి సురేష్‌తోపాటు జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన 14మందిని సత్కరించే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. సురేష్‌తోపాటు, శ్రీఖాళహస్తి, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం మండలాల్లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన వారిని పిళ్ళారిపౌండేషన్‌చే ఘనంగా సత్కరించారు. ఎంఈవో భువనేశ్వరి, పిళ్ళారిపౌండేషన్ నిర్వాహకురాలు అమరావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

.తొట్టంబేడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సిటిజన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా.వెంకటేశ్వరరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆక్సిజన్ ఉత్పత్తి చేసే మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని భవిష్యత్తు తరాలకు మంచి ప్రకృతిని అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ వ్యవసాయశాస్త్రవేత్త గల్లాచంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ నేటి తరం పర్యావరణంపై నిర్లక్ష్యం వహిస్తే పచ్చదనం క్షీణిస్తుందని రేపటి తరం ఆక్సిజన్ సిలిండర్లు తగిలించుకుని బయటకు రావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఒక్కొక్క మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసిబస్టాండులో ప్రయాణీకులకు పర్యావరణంపై అవవగాణ కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసి ఇన్‌స్పెక్టర్, ఆర్టీసి విజిలెన్స్, ఆర్టీసి సిబ్బందితో పాటు సంస్థ సభ్యులు చరణ్‌సాయి, చంద్రారెడ్డి, కోలా సంగీతారావు, గోపాలాచారి, విజయలక్ష్మి వాసుయాదవ్, జ్యోతి ప్రేరణ, జ్ఞానాంబిక, పురుషోత్తం చలపతి తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేటి నుంచి శ్రీకళ్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



తుమ్మలగుంట శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగే ప్రతి కైంకర్యాన్ని తుమ్మలగుంట కళ్యాణ వెంకన్న ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13న సాయంత్రం యాగశాలలో అంకుర్పారణ కార్యక్రమం, 14న ఉదయం 9గంటలకు పవిత్రాల ప్రతిష్టను శాస్త్రోక్తంగా చేపట్టి, 15న ఉదయం 5:30 గంటలకు ఆలయంలోని మూలమూర్తితో పాటు పరివార దేవతామూర్తులు, ఉత్సవర్లకు ధ్వజపీఠం, గరుడాళ్వార్‌లకు పవిత్ర సమర్పణ చేయనున్నారు. నాలుగురోజుల పాటు సాగే పరిత్రోత్సవాలకు కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుంది.

## కిడ్నీ బాధితులకు ఉచితంగా మందులు అందజేసిన డాలర్స్ దివాకర్‌రెడ్డి

తిరుపతిరూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాలర్స్ గ్రూప్ చైర్మెన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి కిడ్నీ బాధితులకు ఉచితంగా మందులు పంపిణి చేసారు. శ్రీవేంకటేశ్వర ఏపి కిడ్నీ పేషెంట్స్, హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామయ్య మాట్లాడుతూ డాలర్స్ దివాకర్‌రెడ్డి గొప్ప మనస్సు నేతగా అభివర్ణించాడు. కిడ్నీ బాధితుల పట్ల డాలర్ దివాకర్‌రెడ్డి ఆదర అభిమానాలు చూపిస్తూ, అపద్బాంధవుడుగా ఆదుకొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, లింగరాజు, చందన్‌కుమార్, అమదాల లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## నేషనల్ హైవే ఆథారిటీ నష్ట పరిహారం చెల్లించాలి

దుర్భాషలాడిన ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం

మాజీ సైనికుడు అమ్ములునాయుడు



**రేణిగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి కోసం తమ ఇళ్ళను కూల్చివేసిన నేషనల్ హైవే ఆథారిటీ నష్ట పరిహారం చెల్లించాలని మాజీ సైనిక ఉద్యోగి అమ్ములునాయుడు డిమాండ్ చేశారు. బుధవారం రేణిగుంట మండలంలోని గుత్తివారిపల్లె గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్ములునాయుడు, జ్యోతిలు మాట్లాడుతూ జాతీయ రహదారి కోసం తాము ఉంటున్న ఇళ్ళను కూల్చివేయడం దారుణమన్నారు. ప్రస్తుతం రేకుల షెడ్డులో ఉంటున్నామని తెలిపారు. తమ ల్యాండ్‌లో నేషనల్ హైవే రోడ్డు రావడంతో నష్ట పరిహారం కోసంజిల్లా కలెక్టర్‌ను సంప్రదించడం జరిగిందన్నారు. అయితే తమ పొలంలో ఆక్రమణలు జరుగుతున్నాయని తెలిసి అడ్డుకున్నామన్నారు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. గుత్తివారిపల్లె గ్రామంలో ఆర్ మల్లవరంలెక్క దాఖల సర్వే నెం.152/9లో 3ఎకరాల 23సెంట్లు భూమి ఉందన్నారు. తమ పొలం అన్యాక్రాంతం అవుతున్నదని తెలిసి అక్కడికి వెళ్లి అడ్డుకున్నామన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, అయితే తమపై కంప్లైంట్ ఇవ్వడానికి వచ్చిన వారిని కూర్చోబెట్టి మాజీ సైనిక ఉద్యోగి అని కూడా చూడకుండా తమ అక్క వృద్ధురాలైన జ్యోతిని రేణిగుంట అర్బన్ ఎస్ఐ అసభ్యకరంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అసభ్యకరంగా మాట్లాడిన రేణిగుంట ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

## క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- రాస్ ప్రాజెక్టు ఆఫీసర్



**రేణిగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** క్యాన్సర్ అత్యంత ప్రాణాంతకమైన వ్యాధి అని వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బనిఫిట్ ట్రస్టు ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేష్ అన్నారు. రాష్ట్రీయ సేవాసమితి(రాస్) పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు ఆదేశానుసారం రేణిగుంట మండలం కరకంబాడి ఇందిరానగర్, రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్టు ఆవరణలో గురువారం రాస్, టాటా ట్రస్టు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించింది. వైద్య శిబిరానికి వచ్చిన వారికి డాక్టర్ వెంకయ్య బాబు బృందం క్యాన్సర్‌పై పూర్తి అవగాహన కల్పించారు. క్యాన్సర్ సంబంధిత పరీక్షలను చేసుకునే విధంగా వారి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలను వైద్యులు తెలియజేశారు. శిబిరానికి వచ్చిన వారందరికి రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి, సీ, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబందించి పరీక్షలను ఉచితంగా చేశారు. శిబిరంలో టాటా ట్రస్టు డా. వెంకయ్యబాబు బృందం సిబ్బంది హేమంత్ కుమార్, రెడ్డి కుమార్, మెహతాజ్, మహేంద్ర, రాస్ మహిళా జ్యోతి ట్రస్టు ఫీల్డ్ ఆఫీసర్ గిరిప్రసాద్, అన్బులగన్, ఇందుమతి, స్వాతి, నాగమణి, జ్యోతి, శంకరయ్య, మునిరత్నం, ట్రస్టీలు రమేష్‌రెడ్డి, నిత్య సుధా, క్లస్టర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో పౌష్టికాహార మాసోత్సవం



**విజయపురం, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** మండలంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార మాసోత్సవంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లసముద్రం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన పోషకాహారం వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు వంశీకృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్త రమ్య, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మకు పొంగళ్ళు

వరదయ్యపాలెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలంలో పాండూరు గ్రామంలో పోలేరమ్మ పొంగళ్ళు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రజక పెద్ద కల్లేటి కొండయ్య ఆధ్వర్యంలో పోలేరమ్మను విశేష అలంకరణ చేయడంతో గ్రామ ప్రజలు దర్శనం చేసుకున్నారు. గ్రామంలోని మహిళలు పోలేరమ్మకు పొంగళ్ళు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ ఎస్. ప్రతాప్ రెడ్డి, దేశం నాయకులు యుగంధర్ రెడ్డి, రవి ఆచారి, సురేష్ రెడ్డి, ఎస్‌బిపిఎం భాస్కర్ రెడ్డి, పరంధామ రెడ్డి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**పుత్తూరురూరల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** 5వ తేదీ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా తిరుపతిలో కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గొల్లపల్లి పాఠశాల పీడీ ఏ.గోపికృష్ణకి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు, గ్రామస్తులు శాలువతో సన్మానించి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు శ్రీరాములు, జి.చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

## మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య హేమ

తిరుపతి విద్య సెప్టెంబర్ 12,ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా ఆచార్య పి.హేమ నియమితులయ్యారు. ఈ మేరకు పరిపాలన భవనం నుంచి ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఎస్వీయూలోని ఆర్థిక శాస్త్ర విభాగపు సీనియర్ విశ్రాంత ఆచార్యులు ఇచార్య పి.ప్రసాద్ కుమార్తె ఆచార్య పి.హేమ. చిన్నపట్టి నుంచి తండ్రి బాటలో అలంచలంచలుగా చదువు పై శ్రద్ధతో మహిళలు, బాలికలు ఎవరు తీసుకొని మెకానికల్ ఇంజనీరింగ్ లో బీటెక్, 2007 లో ఎంటెక్, 2014 లో పీహెచ్డీ పూర్తి చేసి అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఎస్వీయూలో జాయిన్ అయ్యారు. డాక్టర్ పి.హేమ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరి, అసోసియేట్ గా విధులు నిర్వహిస్తూ ఆచార్యులుగా ప్రమోషన్ పొందారు. విభాగంలో బిఓఎస్ ఛైర్పర్సన్ గా, బాలికల వసతి గృహ వార్డెన్ గా అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ఆచార్యకి పలువురు అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## సంకల్ప సిద్ధి వినాయకునికి ప్రత్యేక పూజలు

తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రి పూజలు కన్నుల పండుగ జరుగుతున్నాయి. అందులో భాగంగా స్థానిక వినాయక సాగర్‌లో వెలసిన శ్రీ సంకల్ప సిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి సుగంధ పరిమళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. వివిధ రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం వినాయక సాగర్ మెయిన్ గేట్ వద్ద కస్పా పద్మనాభం ఆధ్వర్యంలో 300 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొండే చెంగారెడ్డి, కమిటీ సభ్యులు గుండాల గోపినాథ్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, పనిభూషణ రెడ్డి, జగన్నాథ రెడ్డి, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# చిలుకవాహనంపై గణనాథుని తేజసం



కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:
కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఉభయదేవేరులతో కలసి స్వామివారు చిలుకవాహనంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా... ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజలోసేవ నిర్వహించారు. ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, మాజీ సర్పంచ్ మధుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు









కాణిపాకం దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన చిలుక, వృషభవాహనసేవల సందర్భంగా భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. ఉదయం చిలుక వాహనసేవ, రాత్రి వృషభవాహనసేవ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కాలక్షేపం నిమిత్తం స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం నుండి రాత్రి వరకు రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే వివిధ రకాల సాంస్కృతిక, కళా ప్రదర్శనలను దేవస్థానం,ఉభయదారులు ఏర్పాటు చేశారు. ఈమేరకు ధార్మికోపాన్యాసం,హరికథలు, భక్తిగీతాలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## గణనాధుని సన్నిధిలో కేంద్ర మాజీ మంత్రి



కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి గురువారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారికి వేదమండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

## కాణిపాకం ఆలయ ప్రాశస్థాన్ని నలుదిశలా వ్యాపింపచేయాలి

### -పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:
రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి ఆలయ ప్రాశస్థాన్ని, స్వామివారి మహిమలను నలుదిశలా వ్యాప్తి చేయడానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ముఖ్య పాత్ర పోషించాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. గురువారం స్థానిక దేవస్థానం అతిథి గృహంలో మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాణిపాకం ఆలయాన్ని ఒక దివ్యక్షేత్రంగా తీర్చిదిద్దడం తన సంకల్పమని తెలిపారు. ఇందులో భాగంగా ఆలయంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలపై మీడియా ఆలయం మంచి కవరేజి ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అలాగే ఆలయప్రాశస్థం, చరిత్ర స్వామివారిమహిమలు నలుదిశలా తెలియాల్సి వుందని అందుకు మీడియా తనవంతు కృషి చేయాలని కోరారు. ప్రధాన ఆలయంతో పాటు పరివార ఆలయాలు,చరిత్ర గురించి పరిశోధనాత్మక కథనాలు రాయాలని తెలిపారు. కాణిపాకం ఆలయం మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చెందితే మరింత మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తుందని తెలిపారు. మీడియా యాజమాన్యం కూడా తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాకముందు జర్నలిస్టుగా తన ప్రయాణాన్ని ఎమ్మెల్యే ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు మృతిపై పలు అనుమానాలు

### పరారీలో ఉన్న మానికల అంకయ్య

### పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా కేసు నమోదు



చిల్లకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని చెదుమాల గ్రామ పంచాయితీ పరిధిలో ఓ మామిడి తోటలో మాణికుల అంకయ్య దంపతులు కాపలాగా ఉన్నారు. అయితే ఇటీవల వెంకటేశ్వర్లు అతని భార్య కూడా అదే తోటలో ఉంటున్నారు. ఏం జరిగిందో తెలియదు గానీ ఆదివారం వెంకటేశ్వర్లు అంకయ్య మధ్య గొడవ జరగడం, దీంతో రెండు కుటుంబాలు తోట నుండి వెళ్లిపోయారు. గొడవ జరిగిన విషయాన్ని అంకయ్య భార్య గ్రామస్తులకు, తోట యాజమానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో అంకయ్య, వెంకటేశ్వర్లు కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సురేష్ బాబు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అంకయ్య భార్య లక్ష్మిని విచారించగా తన భర్త వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని రాడ్‌తో కొట్టి చంపి తెలుగు కాలువ వద్ద భూమిలో పాతి పెట్టాడని సమాచారం ఇచ్చింది. గురువారం గూడూరు తహశీల్దార్ చంద్రశేఖర్, తిరుపతి ప్రాంతీయ వైద్యశాల వైద్యులు ఎస్ఐ సురేష్ బాబుతో కలిసి పరిశీలించగా తవ్వగా ఆ ప్రదేశంలో మట్టిలో మృతదేహం లభ్యమైంది. వైద్యులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించి కొన్ని ఆధారాలను వైద్య పరీక్షలకి తీసుకెళ్లడం జరిగింది. రిపోర్టులో వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని సురేష్ బాబు తెలిపారు.

## సహకార లెక్కలు ఇక పక్కా

### - పిఏసిఎస్‌లో కొలిక్కి వచ్చిన కంప్యూటరీకరణ

కోట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో లావాదేవీలన్నీ చేతిరాతలతోనే సాగేవి. ఇది అనేక అక్రమాలకు అవకాశం కల్పించేది. పాలక వర్గాలపై రాజకీయ పార్టీల పెత్తనం ఉండటంతో ఎవరికి వారు ఈ సంఘాలను సొంత అవసరాలకు వాడుకున్నారు. సంఘాలను నష్టాల్లో ముంచేస్తున్నారు. ఏళ్ల తరబడి సాగుతున్న ఈ చేతి వాటానికి ఇన్నాళ్లకు చెక్ పెట్టే అవకాశం కలిగింది. బ్యాంకులు మాదిరిగానే సహకార సంఘాల్లో లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లోనే జరిగేలా సిబ్బందిని సన్నద్ధం చేస్తున్నారు. గత ఏడాది నుంచి చేపడుతున్న పిఏసిఎస్‌ల కంప్యూటరీకరణ ఓ కొలిక్కి వచ్చింది. ప్రయోగాత్మకంగా కోట మండలం ఊనుగుంటపాలెం పిఏసిఎస్ నుంచి బుధవారం సహకార సంఘాల్లో ఆన్‌లైన్ సేవలు మొదలుపెట్టారు. దేశ వ్యాప్తంగా సహకార సంఘాలన్నింటినీ ఆన్‌లైన్ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. సహకార సంఘాలు ఏర్పాటు నుంచి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన లావాదేవీలన్నీ డేటా క్యాప్చర్ టూల్ అనే సాఫ్ట్‌వేర్‌తో ఆన్‌లైన్ చేయాలని ఆదేశించింది. దీనికోసం పిఏసిఎస్‌కు 11 రకాల వస్తు సామగ్రిని అందజేసింది. గత ఏడాది ఈ ప్రక్రియ మొదలుపెట్టినా రికార్డులన్నీ అందుబాటులో లేకపోవడం, సిబ్బందికి అవగాహన లేకపోవడంతో కంప్యూటరీకరణ నత్తనడకన సాగింది. జిల్లాలో ఇప్పటివరకు 80 శాతం రైతుల వివరాలనే ఆన్‌లైన్ చేయగలిగారు. అందుబాటులో ఉన్న వివరాలన్నీ ఆన్‌లైన్ చేసి వచ్చే నెల 2వ తేదీ నుంచి బ్యాంకింగ్ తరహాలో సేవలు అందించేందుకు సిద్ధమవుతున్నారు.

## అంతర్జాతీయ త్రోబాల్ సిరీస్ 2024కి శ్రీహరికోట బాలిక ఎంపిక

### - సాయం కోసం ఎదురుచూస్తున్న మట్టిలో మాణిక్యం





అంతర్జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన సాయిప్రియ, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సాయిప్రియ

శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
థాయ్‌ల్యాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో జరిగే త్రోబాల్ సిరీస్ 2024 పోటీలకు శ్రీహరికోటకు చెందిన రంగప్ప సాయిప్రియ ఎంపికయింది. అయితే ఆ పోటీలలో పాల్గొనేందుకు దాదాపు రూ.85 వేలు ఖర్చవుతుందని వ్యాయామ ఉపాధ్యాయుడు సన్నాయి భాస్కర్ పేర్కొన్నారు. గతంలో భాస్కర్‌తో పాటు పి.హరికృష్ణ కూడా ఆమెకు వ్యాయామ ఉపాధ్యాయులుగా శిక్షణ ఇచ్చారు. శ్రీహరికోటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివినప్పుడు సాయిప్రియ 9.7/10 శాతం మార్కులు సాధించారు. అనంతరం నూజివీడు బిటెక్ సివిల్ ఇంజనీరింగ్‌లోను మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఇప్పటికి 11 సార్లు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. త్రోబాల్, సాఫ్ట్‌బాల్ పోటీలలో పతకాలు సాధించారు. ఇంత ప్రతిభ ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆమె అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు తగినంత ఆర్థిక వనరులు లేవని, ఆమె తల్లిదండ్రులు రాజేష్, చాముండేశ్వరిలు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అక్టోబర్ 2 నుంచి 5వ తేదీ వరకు జరిగే ఈ ఇంటర్నేషనల్ పోటీల్లో సాయిప్రియ వంటి మట్టిలో మాణిక్యాలు ఉత్తమ ప్రతిభ చూపించాలంటే తలోచేయి వేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

## జైళ్ళ శాఖ డిజిపిను కలిసిన ఎస్పీ మణికంఠ చందోలు



చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:
జైళ్ళ శాఖ డిజిపి, ప్రధాన హోమ్ కార్యదర్శి కుమార విశ్వజిత్‌ను గురువారం ఎస్పీ మణికంఠ చందోలు మర్యాద పూర్వకంగా కలిశారు. జైళ్ళ శాఖ డిజిపి, ప్రధాన హోమ్ కార్యదర్శి కుమార విశ్వజిత్ చిత్తూరు సబ్ జైల్‌ను తనిఖీ చేయడానికి గురువారం చిత్తూరు వచ్చారు. ఎస్పీ మణికంఠ చందోలు చిత్తూరు సబ్ జైలులలో జైళ్ళ శాఖ డిజిపి, ప్రధాన హోమ్ కార్యదర్శి కుమార విశ్వజిత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## కంటివెలుగుద్వారా 1200మందికి ఉచిత కంటి ఆపరేషన్లు - జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



శాంతిపురం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
కుప్పం నియోజకవర్గంలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇదివరకు గుర్తించిన 1200మందికి త్వరలో వైద్య నిపుణులతో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో కంటి వెలుగు కార్యక్రమం కి ంద ఎంపిక చేసిన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మొత్తం 6600మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని ఇందుకు సహకరించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, వైద్యులను అభినందించారు. ఇప్పటివరకు 2700కంటి అద్దాలు వచ్చా యన్నారు. ఆగస్టు 24నుంచి నియోజకవర్గంలో 14 క్యాంపులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 4600మందిని గుర్తించామన్నారు. వారికి కంటి అద్దాలు అందిస్తామన్నారు. 55 ఏళ్లు పైబడిన వారు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బిపి, షుగర్, కిడ్నీ సంబంధిత పరీక్షలు తప్పక చేయించాలన్నారు. కార్యక్రమంలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత , డిఎంహెచ్ఓ డా॥ ప్రభావతి, డిఐఓ డా॥ హనుమంతరావు, నేతలు పిఎస్ మునిరత్నం, డా॥ బిఆర్ సురేష్‌బాబు, విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్, డా॥ వెంకటేష్ పాల్గొన్నారు.

## పివికెఎన్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కంకణం

### - ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు



చిత్తూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:
చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కంకణం కట్టుకుని విధులు నిర్వహిస్తానని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. పివికెఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల అభివృద్ధి, ప్రణాళిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హోదాలో మొదటి సారి హాజరైన గురజాల జగన్మోహన్ నాయుడు నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ సెక్రటరీ ఎన్‌పి రామకృష్ణ, కమిటీ అధ్యక్షురాలు జీవనజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, సభ్యులు గురజాల చెన్నకేశవులునాయుడు, పార్థసారధి, ఎన్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటలతో లాభసాటిగా వ్యవసాయం

### మాజీ ఎంపిపి గంజి మాధవయ్య



పుత్తూరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :
రైతులు తమకు నచ్చినట్టుగా మూస పద్దతిలో వ్యవసాయం చేయడం కాకుండా, మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా వాణిజ్య పంటలపై దృష్టి కేంద్రీకరిస్తే వ్యవసాయం కూడా లాభసాటిగా మారుతుందని పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవ య్య తెలిపారు. గురువారం మండలంలోని నేసనూరు గ్రామంలో జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గతంలో ఆపిల్ అనగానే కాశ్మీర్ నుంచి వస్తుందని చెప్పేవారని, ప్రస్తుతం మన రాష్ట్రంలోనూ, రాయలసీమ ప్రాంతంలో కూడా ఆపిల్ పండుతోందని తెలిపారు. సరైన విధానం, పద్దతులు పాటిస్తే డబ్బులు దండిగా సంపాదించే వాణిజ్య పంటలను సైతం పండించవచ్చని తెలిపారు. రైతులు వ్యవసాయ, ఉద్యావన శాఖ అధికారులతో సంప్రదించి స్థానిక వాతావరణం, నేలలకు సంబంధించిన పంటలు సాగు చేస్తే లాభాలు వస్తాయని తెలిపారు. రైతులకు నానాటికీ వ్యవసాయంపై మక్కువ తగ్గిపోతుండడం వల్ల వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ భూములుగా మారిపోతున్నాయన్నారు. ప్రభుత్వం వ్యవసాయంపై ఎంతో ఖర్చు పెడుతోందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు కూడా అందుబాటులో వుంటూ సంప్రదాయ పంటలనే కాకుండా వాణిజ్య పంటలైన పండ్లు, పూల తోటల సాగు విషయమై రైతులను ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ శాఖ తిరుపతి జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకుడు ఎం.భాస్కరయ్య మాట్లాడుతూ సరైన యాజమాన్య పద్దతులు పాటిస్తే మామిడితో అధిక దిగుబడులు సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి రమేష్, వ్యవసాయ శాఖ అధికారి కోదండయ్య, ఉద్యానవన శాఖాధికారి సౌజన్య, ఎఓ వేణుగోపాల్ తదితర పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శివయ్య పవిత్రోత్సవాలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు శుక్రవారం నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 17 పౌర్ణమి రోజు వరకు భక్తి శ్రద్దలతో స్థానిక సంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఉత్సవాలకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రతి రోజూ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సోమవారం శ్రీ-కాళ-హస్తిలను ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. తరువాత స్వామి అమ్మవార్లకు పవిత్రాలు సమర్పిస్తారు. ఆలయంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న పరివార దేవతలకు కూడా పవిత్రాలనుసమర్పించే సంప్రదాయం అమలులో ఉంది. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ మేరకు గురువారం ఆలయ ఇఓ ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, అభిషేక గురుకుల్ డాక్టర్ ఎస్ఎం స్వామినాధన్ గురుకుల్స్‌తో చర్చించారు.

## దాతలు ముందుకు రావడం అభినందనీయం

### ఎమ్మెల్యేకు రూ.1.50 లక్షల చెక్కును అందజేసిన సాయి శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం



గంగవరం,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :
వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సాయి శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.50 లక్షల చెక్కును పలమనేరు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తుందని తెలిపారు. విరాళం అందించిన కళాశాల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల యాజమాన్యం ఎంవిఆర్ రెడ్డి,ప్రమోద్,కిషోర్‌లు మాట్లాడుతూ విజయవాడలోని బాధిత కుటుంబాఆదుకోవల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## ఆటోలో బంగారు నగల చోరీ

రేణిగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:
కార్వేటినగరంకు చెందిన రూప రేణిగుంట నుంచి ఏర్పేడు వెళ్లే షేర్ ఆటోలో 73 గ్రాముల నగదు పోగొట్టుకుని రేణిగుంట అర్బన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. బాధితురాల వివరాల మేరకు... కార్వేటినగరంకు చెందిన రూప ఏర్పేడుకు వెళ్ళడానికి బస్సులో రేణిగుంట మండలం గాజులమండ్యం సర్కిల్ వద్ద దిగింది. అక్కడి నుంచి అత్తూరులో ఉంటున్న తల్లి బంధువులతో కలసి రేణిగుంట చేరుకుంది. రేణిగుంట బస్టాండ్ వద్ద షేర్ ఆటోలో వీరంతా ఏర్పేడుకు బయలుదేరారు. వీరితో పాటు అదే ఆటోలో మరో ఇద్దరు మహిళలు ఎక్కారు. ఆటో బయలుదేరిన తరువాత ఆ మహిళలు కొన్ని చిల్లర డబ్బులు ఆటోలో వేశారు. డబ్బులు కోసం ఆటోలో ఉన్న వారు కిందకు వంగి వెతుకుతుండగా రూప హ్యాండ్ బ్యాగు తెరిచి అందులో ఉన్న సుమారు 73 గ్రాముల బంగారు నగలను తీసేశారని రూప తెలిపింది. ఆటో మరణ విలాస్ సర్కిల్‌వద్దకు చేరుకుంటుండగా ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు దిగేశారు. వాళ్లు దిగి ఆటో బయలుదేరిన తరువాత రూప బ్యాగు తెరిచి చూసింది. అందులో నగలు కనపడకపోవడంతో హుటాహుటిన రేణిగుంట అర్బన్ పోలీసులను ఆశ్రయించింది.

## తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

### న రెండు బస్సులు ఢీ...ఇరువురికి స్వల్ప గాయాలు



రేణిగుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రేణిగుంట తిరుపతి మార్గంలోనిరైల్వే కల్యాణ మండపం వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభంలో గురువారం రెండు బస్సులు ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలు కాగా మరో 33 మంది సురక్షితంగా బయటపడ్డారు. రేణిగుంట అర్బన్‌పోలీసుల కథనం మేరకు...తిరుపతి నుంచి సుమారు 15 మంది ప్రయాణికులతో శ్రీకాళహస్తి వెళుతున్న ఆర్టీసీ బస్సును వెనుక వైపు నుంచి తిరుపతి నుంచిదాదాపు 20 మంది ప్రయాణికులతో చెన్నై వెళుతున్న తమిళనాడు(200) బస్సు రేణిగుంట ప్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభంలో ఢీకొంది. ఆర్టీసీ బస్సు ముందు వెళుతున్న కారు ఉన్నట్లుండి పక్కకు తిప్పడంతో బస్సు వేగం తగ్గించారు. ఇదే సమయంలో వెనుక వస్తున్న తమిళనాడు బస్సు ఆర్టీసీ బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులకు స్వల్పంగా గాయాలయ్యాయి. రెండు బస్సుల్లో ఉన్న మిగిలిన 32 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. రేణిగుంట అర్బన్ పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

## నేటి నుంచి శ్రీసుబ్రహ్మణ్యేశ్వరుని బ్రహ్మోత్సవాలు

### - మల్లాంలో వైభవంగా జరగనున్న ఉత్సవాలు



చిట్టమూరు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
ఆంధ్రా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి 24వ తేదీ వరకు చిట్టమూరు మండలం మల్లాం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ నేపథ్యంలో 13వ తేదీ అంకురార్పణ, విఘ్నేశ్వర పూజ, 14న ధ్వజారో హణం, అన్నదాన కార్యక్రమం, 17వ తేదీ ఫలాభిషేకం, నందిసేవ, 18న మల్లాం గ్రామ పురవీధుల్లో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవం వేలాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరగనుంది. 19వ తేదీన రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవంతో పాటు బుర్రకథ కాలక్షేపం, 20న పుష్ప చందన అలంకరణలతో పాటు రాత్రి సంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి కల్యాణ రాయబారం కార్యక్రమంలో భాగంగా ఈశ్వరుడు, దేవేంద్రుడు మధ్య జరిగే రాయబారం కార్యక్రమాన్ని పుష్పాలంకరణ, 21న శనివారం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యా ణంలో భాగంగా స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరగనుంది. అలాగే 22న ఆదివారం వసంతోత్సవం, రాత్రి 8 గంటలకు ధ్వజ అవరోహణ కార్యక్రమాలతో పాటు 23న అలకలదోపు (వల్లీ పరిణయం), 24న ఏకాంతసేవ, ప్రసాద వినియోగాలతో ఉత్సవాలు పూర్తవుతాయని నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్‌రెడ్డి తెలిపారు.

### స్థల పురాణం

తిరుగుడు మల్లాంగా పేరొందిన మల్లాం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి చరిత్ర గురించి పురాణాల్లో రకరకాలుగా చెప్పుకోవడం జరిగింది. ఇందులో భాగంగా స్థల పురాణం గురించి పరిశీలిస్తే.. మల్లాం గ్రామంలోని దేవాలయం పాండ్య రాజుల కాలంలో నిర్మించబడినట్లు, చోళరాజులు ఈ దేవాలయాన్ని అభివృద్ధిలోకి తెచ్చినట్లు ఆలయంలో గల పురాతన శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికీ ఆలయ ప్రాంగణంలో శతస్తంభ మండపం గుర్రాలు, ఇతర శిల్పాలు లాగుతున్నట్లు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. అంతేకాకుండా సంతానం లేనివారు ధ్వజారోహణం నాడు కొడిముద్దను ప్రసాదంగా స్వీకరిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కుజదోష నివారణకు ఈ దేవాలయం సుప్రసిద్ధమని, దేవాలయం ప్రాంగణంలో స్వామివారి శక్తి అనంతమగుటచే నవగ్రహ పూజ చేసి కుజగ్రహ శాంతి చేసుకుంటే వారికి తక్షణమే వివాహాలు జరుగుతాయని ఆలయ పండితులు చెబుతున్నారు.

## పుణ్యక్షేత్రంలో వైభవంగా వినాయక నిమజ్జనం

### యువకుల ఉత్సాహం: పట్టణంలో సంబరాలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 12 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కొన్ని వినాయక నిమజ్జనం కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరిగాయి.గత శనివారం వినాయక చవితి సందర్భంగా పట్టణంలో సుమారు 500చోట్ల వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసారు.గత మూడేళ్ళ పాటు స్థబ్దతగా సాగిన వినాయకుని పండగ ఈ ఏడాది యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది. గతంలో మట్టి బొమ్మలతోనే నిర్వహించిన పండగా ఈ ఏడాది ఎక్కడ చూసినా యువకులు 20 నుంచి 25 అడుగుల ఎత్తు విగ్రహాలను ప్రతిష్టించారు. ఏడు రోజుల పాటు పూజలు జరిపిన వినాయకులను బుధవారం సాయంత్రం నుంచి నిమజ్జనానికి తరలించారు. ఈ ఏడాది కూడా సమీపంలోని తెలుగుగంగ కాలువలో నిమజ్జనం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పట్టణంలో ఏర్పాటు చేసిన పలు చోట్ల వినాయ విగ్రహాలను ఐదవ రోజు నిమజ్జనం జరిపారు.ఈ నేపథ్యంలో పోలీసులు నిర్వాహకులకు తాకీదులు జారి చేసారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడి,కొండమిట్ట, సన్నిధివీధుల్లో ప్రతిష్టించిన వినాయక ప్రతిమలను బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు జాగరణలా సంబరాలు జరుపుకున్నారు. వన్‌టౌన్ సిఐ డి.గోపి సారధ్యంలో బందోబస్తు ఏర్పాటు చేసారు. పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. కొందరు నిర్వాహకులు డిజె సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయగా కొందరు బ్యాండుమేళాలను ఏర్పాటు చేసారు. యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ గణపయ్యను నిమజ్జనానికి తరలించే కార్యక్రమాలను చేపట్టారు. భారీ ఎత్తున అన్నదానాలునిర్వహించారు. ముత్యాలమ్మ గుడివీధిలోని చేపల మండీ వీధి, కుమ్మర వీధి, సంతమైదానం, ఓటేరు కాల్వలోని దక్షిణం, ఉత్తర భాగాల్లో ప్రతిష్టించిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు.కాగా గాంధీవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమం ఓ ప్రత్యేకత సంతరించుకుంది. **నేడు గణపతి హోమం:**



వినాయక చవితి సంబరాలకు వన్నెతెచ్చిన బేరివారి మండపం వద్ద వినాయకుని స్థావరం వద్ద శుక్రవారం లోక కళ్యాణార్థం గణపతి హోమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రబిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ధార్మిక కార్యక్రమాలతో పాటుసహపంక్తిభోజనాలుఏర్పాటుచేసినట్లు ప్రకటించారు.